


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు 8




### విజయవాడ ఉత్సవ్

# చాలా కాస్ట్‌లీ గురూ

- గొల్లపూడి ఎగ్జిబిషన్‌లో ఒక్కో స్టాల్‌కు పెద్ద మొత్తంలో డిమాండ్
- మండిపడుతున్న వ్యాపారస్తులు
- 2016లో ప్రభుత్వ ఆధ్వర్యంలో అమరావతి షాపింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తే ఉచితంగా కొన్ని స్టాల్స్‌కు అనుమతి
- స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేసిన మహిళ?
- తాజాగా స్టాల్స్ పెట్టాలంటే పెద్ద మొత్తంలో వసూలు చేస్తుండడంతో వెనకడుగు వేస్తున్న వ్యాపారస్తులు
- ఎంపీ కేశినేని చిన్ని స్పందించాలంటున్న వ్యాపారస్తులు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** విజయవాడ ఉత్సవ్‌కు ఏర్పాట్లు శరవేగం గా సాగుతున్నాయి. ఎంపీ కేశినేని చిన్ని దగ్గరుండి మరీ ఏర్పాట్లను పర్యవేక్షి స్తున్నారు. మొదటిసారి మైసూర్ తరహాలో నిర్వహిస్తుండడంతో లోటు పాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ మరీ పనులను వేగవంతం 2

> ‘విజయవాడ ఉత్సవ్‌ను ఎంపీ కేశినేని చిన్ని అత్యంత ప్రాతిష్టాత్మకంగా తీసుకున్నారు. మైసూర్ తరహాలో నిర్వహించాలని తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాని గొల్లపూడిలో నిర్వహిస్తున్న ఎగిబిషన్‌లో ఒక్కోస్టాల్‌కు పెద్దమొత్తంలో వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చాలామంది స్టాల్స్ తీసుకోనేవారు వెనకడుగు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.’



## కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా

# వి.విద్యాసాగర్ నాయుడు

- మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడంలో ప్రత్యేక పాత్రను పోషిస్తా...
- సిబ్బంది సంక్షేమంలో రాజీపడేదిలేదు...
- వారి సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి....
- ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా సోమవారం వి. విద్యాసాగర్ నాయుడు జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. 2 లో

### పూర్తి నియంత్రణలోనే

# డయేరియా

- ప్రభుత్వ చర్యలకు ప్రజా చైతన్యం తోడవడంతో కేసులు తగ్గుముఖం
- అయినా ప్రత్యేక బృందాలు అప్రమత్తంగా ఉండాలి
- చివరి కేసూ కోలుకొని ఇంటికెళ్లే వరకు జాగ్రత్త వహించాలి
- మున్ముందు కూడా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి
- ఇంటింటి సర్వే, అవగాహన కల్పన, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టండి
- అధికారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ దిశానిర్దేశం



**విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేటలో డయేరియా పూర్తి నియంత్రణలో ఉందని.. ప్రభుత్వ చర్యలకు ప్రజాచైతన్యం తోడవడంతో కేసులు బాగా తగ్గుముఖంపట్టాయని, అయినా క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి ముందు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ.. సమన్వయ శాఖల అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 275 మంది చికిత్స తీసుకొని డిశ్చార్జ్ కాగా.. 42 మంది చికిత్స తీసుకుంటున్నారని తెలిపారు. కేర్ అండ్ షేర్ స్కూల్లో వైద్య శిబిరంతో పాటు న్యూ జీజీహెచ్‌లో ప్రత్యేక వైద్య బృందాల చికిత్స, ఇంటింటినీ జల్లెడపట్టడం, అవగాహన కల్పించడం, ఎవరికైనా రోగ లక్షణాలు ఉంటే సత్వరం స్పందించి సేవలు అందించడం, ఇంటింటికీ మినరల్ వాటర్ సరఫరా, ప్రచార సామగ్రితో అవగాహన కల్పన, విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాలు, హైజీన్ కిట్ల పంపిణీ.. ఇలా ప్రభుత్వ చర్యలకు తోడు ప్రజా చైతన్యం తోడవడంతో సత్ఫలితాలు వచ్చాయన్నారు. ప్రతి వార్డు సచివాలయానికీ ఒక జిల్లాస్థాయి అధికారికి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించడం జరిగిందని.. ఈ ప్రత్యేక అధికారి నేతృత్వంలోని బృందాలు చివరి కేసూ కోలుకొని ఇంటికెళ్లే వరకు జాగ్రత్తగా ఉండాలని,

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## విజయవాడ ఉత్సవ్ చాలా కాస్ట్‌లీ గురూ

చేస్తున్నారు. కాని గొల్లపూడిలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్న భూమి దేవాదాయ శాఖ ది కావడంతో వైసీపీ పెద్ద ఎత్తున విమర్శలు చేస్తుంది. అయితే తాజాగా స్టాల్స్ వివాదం చెలరేగుతుంది. ఎగ్జిబిషన్ లో ఒక్కో స్టాల్ కు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. ఇటీవల 2016 లో రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ స్వరాజ్యమైదానంలో పెద్ద ఎత్తున అమరావతి షాపింగ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించింది. అయితే చేనేత, డ్వాక్రా మహిళలకు ఉచితంగా కొన్ని స్టాల్స్ పెట్టుకొనేలా అనుమతిచ్చారు. కానీ ప్రస్తుతం వారిని కూడా డబ్బులు అడుగుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దాంతో పాటు ఇతర వ్యాపారస్తుల నుంచి విజయవాడ ఉత్సవ్ లో పెద్ద మొత్తంలోనే వసూలు చేస్తున్నారంటూ పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతో చాలామంది స్టాల్స్ తీసుకొనేందుకు ముందుకు వస్తున్నా నిర్వాహకులు చెబుతున్న రేట్లకు భయపడి వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇవాళ జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్న స్పందనలో కూడా ఒక మహిళ గొల్లపూడి ఎగ్జిబిషన్ స్టాల్స్ రేట్లపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారం అంతా ఎంపీ కేశినేని చిన్ని తెలుసా లేదా అనే చర్చ జరుగుతుంది. చూడాలి ఎంపి కేశినేని చిన్ని ఈ వ్యవహారంపై ఏ విధంగా స్పందిస్తారనేది...

## పూర్తి నియంత్రణలోనే డయేరియా

నిరంతర పర్యవేక్షణతో మున్ముందు కూడా డయేరియా ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రేసింగ్ – ట్రీట్‌మెంట్ విషయంలో మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.

**64 డివిజన్లకూ ప్రత్యేక అధికారులు**

న్యూ రాజరాజేశ్వరిపేటలో డయేరియా కేసుల నేపథ్యంలో ముందుజాగ్రత్తగా అర్బన్ పరిధిలో ఎక్కడా డయేరియా ప్రబలకుండా చర్యలకు ఆదేశించామని.. ఇప్పటికే డ్రెయిన్లలో పూడిక తీయడం, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ (ఏఎల్‌వో) నిర్వహించడం, పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతం చేయడం, క్లోరినేషన్ డ్రైవ్, ప్రజలకు అవగాహన కల్పించడం, తాగునీటి పరీక్షల నిర్వహణ తదితరాలపై వీఎంసీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇదేవిధంగా జిల్లా అధికారుల నేతృత్వంలో 64 డివిజన్లకూ ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశామని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

## ఎమ్మెల్యేకి వినతిపత్రం సమర్పించిన ఉపాధ్యాయులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం ఇచ్చిన షెడ్యూల్ లో భాగంగా సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మండలిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వి సాంబశివరావు, కృష్ణా జిల్లా శాఖ కార్యదర్శి చీర్ల నాగ ప్రసాద్, జిల్లా ఆడిట్ కన్వీనర్ వై వి కృష్ణ కాంత్, మొపిదేవి మండలశాఖ అధ్యక్షులు యమ్ వి రమణ,చల్లపల్లి మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి దుర్గాప్రసాద్, నాయకులు జి వెంకటేశ్వరరావు, కె విఠల్ కేశవరావు, జి గిరిధర్, జి రోహిణీకుమార్, యమ్ శ్యామ్ ప్రసాద్, యస్ జి భారతి, యన్ ధర్మజ్ఞాని, బి లలిత కుమారి తదితరులు పాల్గొంటున్నారు

## తెలుగుదేశం పార్టీ నేతకు ఎమ్మెల్యే నివాళి



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవి మండలం పెద్దప్రోలు గ్రామంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు మండవ.సుధాకర్ రావు ( సుధ)అనారోగ్యంతో మృతి, చెందగా,ఈరోజు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి. బుద్ధ ప్రసాద్, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. సుధాకర్ రావు తో ఆయనకు గల మాటతీరు, మంచి తనం గుర్చి తెలియ పర్చినారు. పరామర్శించుటకు వెంట వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ,సర్పంచ్,పొలిమట్ల., సొసైటీచైర్మన్,నాదెళ్ల.శరత్చంద్ర బాబు, కూటమి నాయకులు విచ్చేశారు. ఆయన చిత్రపటానికి స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా వి.విద్యాసాగర్ నాయుడు





(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటి వరకు ఆర్. గంగాధర రావు కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించగా సాధారణ బదిలీలు లో బదిలీ కావడంతో ఆ స్థానంలో అన్నమయ్య జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై విచ్చేసిన వి. విద్యా సాగర్ నాయుడు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి విచ్చేసిన నూతన ఎస్పీకి సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.వేదమంత్రాలు నడుమ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివి.నాయుడు,ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పి సత్యనారాయణ, డిఎస్పీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఎస్పీ 2016 సంవత్సరంలో ఇండియన్ పోలీస్ సర్వీస్ ద్వారా పోలీస్ శాఖలోకి అడుగుపెట్టి అసాల్ట్ కమాండర్ గ్రేహౌండ్స్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ చింతపల్లి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ విశాఖపట్నం,సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గ్రేహౌండ్స్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అన్నమయ్యగా బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా నేడు కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని, ప్రజా సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి విధి నిర్వహణ కనపరుస్తానని, ప్రత్యేకంగా మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు.జిల్లాను నేర రహితంగా తీర్చిదిద్దేందుకు సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తం చేస్తూ, సిబ్బంది సమస్యల పరిష్కారం లో ఎల్లవేళలా ముందు ఉంటానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. చిన్నారులు, వృద్ధులకు, మహిళలకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఎంతో మందికి దక్కని అదృష్టాన్ని దేవుడు మనకి పోలీస్ ఉద్యోగం ద్వారా అందించాడు. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అహర్నిశలు ప్రజా సేవలో నిమగ్నం అవుతామని, ప్రజా సమస్యలను పరిరక్షించడంలో కృష్ణాజిల్లా ముందుంటుందని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో స్థాయి భేదం చూపించకుండా సిబ్బందితోపాటు ముందుంటానని, ఏ సమస్య ఉన్న నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం దిశగా కార్యాచరణ ఉంటుంది అన్నారు.



## జాతీయ రహదారిపై ఆటో బోల్తా

**నలుగురు మహిళలకు తీవ్రగాయాలు**

**పామర్రు మేజర్ న్యూస్ :** మోటార్ సైకిల్ పట్టించబోయి తప్పించబోయి ఆటో బోల్తా పడిన సంఘటన విజయవాడ – మచిలీపట్నం జాతీయ రహదారిపై చోటుచేసుకుంది ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన ప్రకారం కనుమూరులోని రొయ్యల ఫ్యాక్టరీగా పనిచేస్తున్న మహిళా కార్మికులు ఆటోలో కామవర వైపు పామర్రు వైపు పట్టండగా మోటార్ సైకిల్ తప్పించబోయి నాటు బోల్తా పడింది సోమవారం రాత్రి జరిగిన ఈ సంఘటనలో నలుగురు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం పామరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ఆటోలో 8 మంది ప్రయాణికులు ఉన్నట్టు స్థానికులు తెలిపారు.

## మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి

**విజయవాడ మేజర్ న్యూస్ :** మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం బాగుంటుందని.. మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిపెట్టాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. వైద్య ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ పుట్టిన ఆడ శిశువు మొదలు మహిళలందరి ఆరోగ్య సంరక్షణకు కేంద్రం ప్రత్యేక పథకాన్ని అమలు చేస్తుందన్నారు ఈనెల 17న గౌరవ దేశ ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోనూ అదే రోజు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. అక్టోబర్ రెండో తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా క్యాంపులు ద్వారా మహిళల ఆరోగ్య సమస్యలపై స్పెషలిస్ట్ డాక్టర్లతో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

**ప్రత్యేక వైద్య శిబిరాలలో అందించే వైద్య సేవలు**

మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి కేన్సర్, గర్భాశయ కాన్సర్ పరీక్షల నిర్వహణ. తగిన వైద్య చికిత్స లను మరియు రిఫరల్ సేవలను అందించడం జరుగుతుంది. మహిళలు, కిశోర బాలికలలో రక్త హీనతను గుర్తించి తగిన చికిత్సలను చేయడం. బాలికలలో రక్తహీనత ను గుర్తించి తగిన చికిత్స చేయడం. గర్భిణీలను పరిక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను, తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం. కిశోర బాలికలలో హిమోగ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్తహీనత ఉన్నవారికి చికిత్స చేయడం జరుగుతుంది. రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుంది. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కనుక జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ వైద్య శిబిరాలను ఉపయోగించుకోవలసినదిగా యన్ టి ఆర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుహాసిని ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి



**ప్రజల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి**

**జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 168 అర్జీలు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి, ప్రజల సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జేసీ ఎస్.ఇలక్కియ.. అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

రెవెన్యూ శాఖకు సంబంధించి 44, పోలీస్ 26, డీఆర్‌డీఏకు 17, ఎంఏయూడీ 16, విద్య 9, పంచాయతీరాజ్ శాఖకు 8 అర్జీలు వచ్చాయి. ఆరోగ్యం, గృహనిర్మాణం, విభిన్న ప్రతిభావంతులకు శాఖకు నాలుగు చొప్పున, ఇరిగేషన్, కాలేజీ విద్య, పౌర సరఫరాలు, వ్యవసాయం, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు మూడు చొప్పున, సర్వే, సహకారం, సాంఘిక సంక్షేమం, కాలుష్య నియంత్రణ, విద్యుత్, ఎండోమెంట్స్ కు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. అదేవిధంగా మైన్స్, నైపుణ్యాభివృద్ధి, బీసీ సంక్షేమం, ఉపాధి కల్పన, పర్యాటకం, గ్రామీణ నీటి సరఫరా, బ్యాంకు సేవలు, సాంకేతిక విద్య, గ్రామ–వార్డు సచివాలయాల శాఖకు ఒక్కో అర్జీ వచ్చాయి. మొత్తం 168 అర్జీలు రాగా.. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇస్తే తప్పనిసరిగా తమ సమస్యకు ఓ పరిష్కారం లభిస్తుందనే ఆశతో ప్రజలు వస్తారని.. అధికారులు నిబద్ధతతో అర్జీలపై దృష్టిపెట్టి పారదర్శకంగా సమస్యలు పరిష్కరించాలన్నారు. నిర్దేశ గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో కులాలు మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ నాయకులు




## వారి కుయుక్తులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పెదపారుపూడి మేజర్ న్యూస్:** గ్రామాలలో కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి విష బీజాలు నాటేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆరోపించారు. పెదపారుపూడి మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1982లో అప్పటి ప్రభుత్వం నాగాపురం గ్రామంలో 20 మంది దళితులకు సాగు చేసుకునేందుకు చెరువు ను అప్పగించిందన్నారు. అప్పటికేం ప్రభుత్వం ముందడుగు పట్టణం కింద వారికి చెరువు తవ్వుకొని సాగు చేసుకునేందుకు ఒక సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం ఆ భూమి తనదని ఒక వ్యక్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సుదీర్ఘ విచారణ అనంతరం ఆ భూమి ఆ వ్యక్తికి చెందిందిగా కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. దీనిపై గ్రామంలోఉద్రిక్త పరిస్థితులు నెలకొనే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నిం చడం విచారకరమన్నారు. 1982లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ముందడుగు పథకం కింద వారికి భూమిని కేటాయించడం జరిగిందన్నారు. అప్పుడు గాని అనంతపరిణామాల్లో కాంగ్రెస్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎటువంటి ప్రయత్నం చేయకపోగా ఇప్పుడు కోర్టు తీర్పు వచ్చాక తమపై బురద చల్లడం విచారకరమన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఆ భూమిని దళితులకు దక్కకుండా చేశామని వారు ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమస్య ఉత్పన్నమైనప్పుడే ఇటు దళిత కుటుంబాలను, అటు భూమి తనదంటూ వచ్చిన వ్యక్తిని కలిపి మాట్లాడితే ఒక పరిష్కారం మార్గం లభించేదన్నారు. అటువంటి ప్రయత్నం చేయకపోగా గత 15 నెలల కాలంలో అధికారంలో ఉన్న తాము ఏదో చేశామని గ్రామాల్లో విష బీజాలు నాటడం మంచి పద్ధతి కాదన్నారు. గత ఎన్నికలలో జగన్ పై ఉన్న వ్యతిరేకత వల్ల తాను ఓడిపోయనని, జగన్ బొమ్మ లేకుండా పోటీ చేసి ఉంటే గెలిచేవాడినని మాట్లాడిన కైలే అనిల్ అనిల్ కుమార్ మాటలు నమ్మి పేర్ని నాని లాంటి నాయకులు ఇక్కడికి వచ్చి మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. దళితులు అంటే ఏమాత్రం గౌరవంలేని పేర్ని నాని ఇక్కడకు వచ్చి దళితుల పట్ల సానుభూతి పొందేందుకు ప్రయత్నించడం కేవలం ఆయన వివేకానికి నిదర్శనం అన్నారు. గతంలో మచిలీపట్నంలో జరిగిన సంఘటనలు అందరికీ తెలుసునని, దళితులను ఏవిధంగా ఎన్నికల్లో మోసం చేశారో ఎవరు చెప్పవలసిన అవసరం లేదన్నారు. మరోసారి పేర్ని నాని ఈ నియోజకవర్గంలోకి వస్తే దళితులు తరిమికొడతారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా పేర్ని నాని నిజాలు గ్రహించి మాట్లాడాలన్నారు. ఆ పార్టీ నాయకులు ఎల్లప్పుడు గ్రామాలలో విష బీజాలు నాటేందుకు ప్రయత్నిస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఆయన సూచించారు. ఈ సమస్య పట్ల తాము సానుకూలంగా ఉన్నామని, బాధిత కుటుంబాలను, కోర్టుకు వెళ్లి కోర్టు నుండి తీర్పు తీసుకున్న వ్యక్తిని కూర్చోబెట్టి మాట్లాడి వారికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. దళితులంటే తమ పార్టీకి ఎంతో గౌరవమని, వారి జీవనోపాధి కోసం ఏ విధంగా చేయాలనే అంశంపై ప్రస్తుతం చర్చిస్తున్నామని, వారికి తగు న్యాయం చేసే విధంగా తాను కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రకటించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ, కూచిపూడి వెంకట సుబ్బారావు, నాగదేసి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో తొలి సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఫిజిక్స్‌వాలా పీడబ్ల్యూ






**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక గురునానక్ రోడ్ లో ఫిజిక్స్‌వాలా పీడబ్ల్యూ విద్యా సంస్థ ఏపీలో తొలి సమాచార కేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేసింది. సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సౌత్ ఇండియా హెడ్ అమిత్ సింగ్ రాథోర్, రీజినల్ అకాడమిక్ హెడ్ సంజయ్ కుమార్ శర్మ, విజయవాడ కేంద్రం నిర్వాహకులు సుధాకర్ రెడ్డి తదితరులు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్ సింగ్ రాథోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు విద్య కూడళ్లు అని, విద్యార్థులు ఎన్నో ఆకాంక్షలతో నీట్, జేఈఈ కు సన్నద్ధం అవుతుం టారని చెప్పారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, వారికి కౌన్సి లింగ్ చేసేందుకు సమాచార కేంద్రాన్ని విజయవాడలో ఏర్పాటు చేశామన్నారు. ప్రవేశాలకు సంబంధించిన సమాచారం, నీట్, జేఈఈ పరీక్షలకు ఎలా సాధన చేయాలి అనే అంశాల పై అవగాహన కల్పించేందుకు, సందేహాలను నివృత్తి చేసేందుకు సమాచార కేంద్రంలో కౌన్సెలర్స్, గ్రౌండ్ టీం అందుబాటులో ఉంటారన్నారు. ఆఫ్ లైన్ విద్యాపీఠ్ సెంటర్ ను విజయవాడలో ప్రారంభించేందుకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. నీట్, జెఇఇ ఫౌండేషన్ కోర్సులకు శిక్షణ పొందేందుకు సిద్ధం అవుతున్న ఏపీ విద్యార్థులు ఎన్ఎస్ఏటి స్కాలర్ షిప్ పరీక్షను రాసి వందశాతం ఉపకారవేతనాన్ని పొందవచ్చన్నారు. రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యాయని, అక్టోబర్ లో పరీక్ష ఉంటుందని తెలిపారు. పిడబ్ల్యూ అండ్ జెవి పార్టనర్స్ సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ జేఈఈ, నీట్ వంటి పరీక్షలపై కౌన్సెలింగ్ పొందడాని కి విద్యార్థులు సమాచార కేంద్రాన్ని సందర్శించవచ్చన్నారు. పీడబ్ల్యూ ఇన్ఫో సెంటర్, పీడబ్ల్యూ బ్యాచ్‌ల అడ్మిషన్లు, ఆర్థిక సహాయం, రిజిస్ట్రేషన్ గురించి సమాచారం కోసం వన్-స్టాప్ గమ్యస్థానంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ వాలా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతును రారాజు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి..

## రైతుల ఆధ్వర్యంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన ఎమ్మెల్యే కుమార్ రాజా




పెదపారుపూడి మేజర్ న్యూస్ : ఆహారాన్ని పండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా పేరుగాంచేందుకు రైతులు చేస్తున్న కృషి ఎవరు మర్చిపోలేనిదని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. అటువంటి రైతును రారాజు చేసేందుకు కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించడంలోనూ, సాగుకు అవసరమైన నీరు అం దించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం చూపిన చొరవకు కృతజ్ఞతగా పెదపారుపూడి మండల పరిధిలోని వెంట్రప్రగడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగు, మురుగు కాలువలను అభివృద్ధి పరచడంతో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా సాగు నడుస్తోందన్నారు. అలాగే మండల పరిధిలోని మోపర్రు గ్రామం వద్ద కాలువకు పడిన గండ్లను పూడ్చటంతో పాటు ఎస్కలేటర్లను ఉపయోగించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేశామన్నారు. ప్రాథమిక సహకార సంఘాలకు త్రీ మెన్ కమిటీలను ఏర్పాటు చేసి వారి ద్వారా రైతులకు అవసరమైన రుణాలు సకాలంలో అందిస్తున్నామన్నారు. ఈ విధంగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు క్షీరాభిషేకం చేయడం ఎంత సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా, స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు కూచిపూడి వెంకట సుబ్బారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, పార్టీ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ తదితరులతో పాటు పలువురు రైతులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.




## విప్రో నుంచి మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ హౌస్‌కు చెందిన ప్రముఖ బ్రాండ్ మాక్స్‌క్లీన్ ఫ్లోర్ క్లీనర్, తన తాజా ఆవిష్కరణగా మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్‌ను విడుదల చేసింది. ఇది శాస్త్రీయంగా రూపొందించబడిన క్రిమిసంహారకం. ఇది సాధారణ ఫ్లోర్ క్లీనర్‌లా గచ్చును క్రిమిరహితం చేసి కఠినమైన ధూళి, దుమ్మును తొలగించడమే కాకుండా కీటకాలను కూడా అడ్డుకుంటుంది. ఆకర్షణీయమైన టీవీసీ క్యాంపెయిన్ ద్వారా విడుదలను ప్రకటించిన ఈ ఉత్పత్తి భారతీయుల నివాసాల కోసమే ప్రత్యేకంగా తయారైంది. శుభ్రత, పరిశుభ్రతను ఒకే అనుకూలమైన దశలో కలపడం ద్వారా రోజువారీ గృహ సంరక్షణకు తెలివైన, మరింత సమగ్రమైన విధానాన్ని అందిస్తుంది. మాక్స్‌క్లీన్ తన ప్రత్యేక సహజ నూనెల మిశ్రమంతో సాంప్రదాయంగా శుభ్రపరచడమే కాకుండా, చీమలు, ఈగలు వంటి కీటకాలను కూడా సమర్థవంతంగా తిప్పికొడుతుంది. మాక్స్‌క్లీన్ డ్యూయల్-యాక్షన్ ఫార్ములాతో, వినియోగదారులు ప్రామాణిక సూక్ష్మక్రిమి రక్షణ ప్రయోజనాన్ని పొందుతారు. మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్ అన్ని ప్రధాన రిటైల్ దుకాణాలు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో వివిధ ప్యాక్ పరిమాణాలలో అందుబాటులో ఉందని విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ బిజినెస్ డెవలప్‌మెంట్ జీఎం ఉషాసిస్ సాహా తెలిపారు.

## ఈ శనివారం నెట్ ఫ్లిక్స్ ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో ఎపిసోడ్లో ఎన్నో రహస్యాలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** శయ శరణ్, తేజ సజ్జా, జగపతి బాబు, రితికా సింగ్‌లు ది గ్రేట్ ఇండియన్ కపిలత్ షో' కు వచ్చినప్పుడు మీకు ఏమి లభిస్తుంది? మీకు పలు భాషలలో జోకులు, కొన్ని చిలిపి మాటలు (ఎక్కువగా కపిల్వె), చాలా దక్షిణాది స్వాగ్లు వస్తాయి! కపిల్ తనకు తెలిసిన ఏకైక తెలుగు పదం 'తెలుగు' అని ఒప్పుకోవడం ద్వారా ఈ హాస్యపు జల్లును ప్రారంభించాడు, తన అతిథులకు హిందీ కూడా తెలియకపోవడంతో, "బాకీ బాచీ ఇంగ లీష్, దేఖ్ తే హై కబ్ తక్ బచీ హై ముజ్సే" అని జోడించాడు. ఆ తర్వాత నవ్వుల జల్లు ప్రారంభమైనది. హృదయంలో ప్రమను నింపుకున్న వ్యక్తి జగపతి బాబు అని తేజ సజాజా చెప్పడం, పొట్ట చెక్కలయ్యేలా కపిల్, తేజ చిలిపిగా మాట్లాడటం, ప్రతి ఒక్కరూ తమదైన రీతిలో రజనీకాంత్ నృత్యం చేయడం వంటి ఎన్నో చిలిపి చేష్టలతో ఈ ఎపిసోడ్ సాగిపోతుంది.

## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ కమిటీ..



**గన్నవరం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడతానని ఇచ్చిన మాట మేరకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కార్యాచరణ చేపట్టారు. గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు, ఉంగుటూరు, గన్నవరం మండలాల్లోని చెరువులు, వాగులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై పూర్తిస్తాయి విచారణ చేపట్టి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, ఇప్పటికే ఆక్రమణల పాలైన వాటిని విడగొట్టాలని కృష్ణా జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ లేఖ పై స్పందించిన జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ప్రభుత్వ భూముల పై పూర్తిస్తాయి లో విచారణ జరిపేందుకు ప్రత్యేక కమిటీని నియమించారు. జిల్లా పంచాయతీ అధికారి, గుడివాడ ఆర్డిఓ, మూడు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో ఏర్పాటయిన ఈ కమిటీ మూడు మండలాల్లోని ప్రభుత్వ భూముల పై విచారణ చేసి ఆక్రమణల పాలైన ప్రభుత్వ భూముల వివరాలతో నివేదిక సమర్పించనుంది. విజయవాడ రూరల్ మండలంలోని గన్నవరం నియోజకవర్గ పరిధిలోగల తొమ్మిది గ్రామాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే విచారణ కమిటీ ని నియమించగా ఇప్పుడు కృష్ణా జిల్లా కలెక్టర్ కూడా కమిటీని ఏర్పాటు చేయడంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణల పై పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి. తన లేఖ మేరకు స్పందించి ప్రభుత్వ భూములు కాపాడేందుకు కమిటీని నియమించిన జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ ధన్యవాదాలు తెలిపారు.

## ఏలూరు రేంజ్ ఐజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి.విద్యాసాగర్ నాయుడు, ఈరోజు ఏలూరు రేంజ్ ఐ జి పి జి.వి.జి అశోక్ కుమార్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి ఐ జి పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి



**పెడన, మేజర్ న్యూస్ :** ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ పేదవర్గాలందరికీ వైద్య సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు నియోజవర్గం మొత్తం మీద సుమారు 78 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 78 మందికి మంజూరు అయిన రు. 46లక్షల 66వేల 835 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రెండు ఎల్ ఓ సి లను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక పరిస్థితులతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వారికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతున్నదని, ఇంటి పెద్ద కొడుకుగా చరిత్రలో నిలిచిపోతారని ఎమ్మెల్యే కొనియాడారు. తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కి పార్టీ నేతలు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు ఉన్నారు.

## 17న శ్రీకొండలమ్మ ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం





**గుడ్లవల్లేరు సెప్టెంబరు 15 మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కమీషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ కార్యాలయము ఉత్తర్వులు ప్రకారము ధర్మకర్తల మండలి నియామకం జరిగినది. సదరు సభ్యుల పేర్లు:1) ఈడే వెంకట విష్ణు మోహనరావు,2) తూము రాజ్యలక్ష్మి, 3) గుడ్లవల్లేటి వాణి, 4) ముంగం ఆంజనేయులు, 5) కళ్ళేపల్లి సుగుణ శేఖర్, 6)మన్నెం వీర నాగేంద్రరావు, 7) వడ్డమూడి రవీంద్ర బాబు, 8) పెద్దిబోయిన శ్యామలాదేవి, 9) నూతలపాటి లక్ష్మి పావని, 10) రుద్రపాటి శరత్చంద్ర శివ సంతోష్ శర్మ, (ఎక్స్ –అఫీషియో మెంబర్) సదరు పై తెలిపిన సభ్యులచే ది.17.09.2025 బుధవారం ఉదయం ప్రమాణ స్వీకారం జరుగును. సదరు ప్రమాణ స్వీకారము కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా గుడివాడ శాసన సభ్యులు వెనిగండ్ల రాము, మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పెడన నియోజక వర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, ఎపిఎస్ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా, గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు హాజరు అవుతారని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# అర్జీలను ఎప్పటికప్పుడు సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలి






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందుతున్న మీకోసం అర్జీలను ఎప్పటికప్పుడు సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, సర్వ శిక్ష ప్రాజెక్ట్ అధికారి కుమిదిని సింగ్ లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక–మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజలను నుండి అర్జీలను స్వీకరించారు. తొలుత డిఆర్ఓ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ అర్జీలు పరిష్కరించే అధికారి( జి ఆర్ ఏ)తప్పనిసరిగా అర్జీదారునితో మాట్లాడి అతని సమస్య పరిష్కారం అయ్యిందా లేదా విచారించాలన్నారు. ఆ విధంగా చేయడం వలన కొంతవరకు అర్జిదారులలో సంతృప్తి వ్యక్తం అవుతుందన్నారు. ఐగాట్ కర్మయోగి ఆన్లైన్ శిక్షణ తరగతుల్లో ప్రస్తుతం రాష్ట్రంలో మన కృష్ణాజిల్లా నాలుగో స్థానంలో ఉందని అందుకు కృషి చేసిన అధికారులు అందరికీ అభినందనలనీ, ఇది ఇలాగే కొనసాగించేందుకు అందరూ నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రతి నెల 3 కోర్సులు పెరుగుతూ వస్తుంటాయని అశ్రద్ధ చేయక వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు.

కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో ఎక్కువగా అర్జీలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కాల్ సెంటర్ 1100 ఫీడ్బ్యాక్ లో కృష్ణాజిల్లా సంతృప్త స్థాయిలో వెనుకబడి ఉందని, అసంతృప్తి ఏ ప్రభుత్వ శాఖలో మరలా కనబడుతుందో ఆ అధికారికి షోకాజ్ నోటీసు ద్వారా చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో మొత్తం 166 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి హరిహరనాథ్, డీఎస్ఓ మోహన్ బాబు, డి ఎం హెచ్ ఓ ఏ వెంకటరావు, రహదారులు భవనాల ఈఈ లోకేష్, డీఈవో పి వి జె రామారావు, డిపిఓ అరుణ, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, విద్యుత్ శాఖ ఎస్ ఈ సత్యానందం, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళి కిషోర్, డి సి ఓ చంద్రశేఖర్, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, సర్వే భూమి రికార్డుల ఎడి జోషిల, ఐ సి డి ఎస్ పి డి ఎంఎన్ రాణి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణా వర్సిటీలో ఇంజనీర్స్ డే వేడుకలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఇంజనీర్స్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. క్యాంపస్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. విజయ్ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష మాట్లాడుతూ ప్రఖ్యాత సివిల్ ఇంజనీర్ గా దేశవ్యాప్తంగా ప్రముఖ నదుల మీద ఆయన కట్టించిన ఆనకట్టలే ప్రాతిపదికగా కాకుండా హైదరాబాదు మహా నగరాన్ని వరదల నుండి రక్షించడంలోనూ, విశాఖపట్నం సముద్రతీరాన్ని కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడంలో ఆయన విశేష కృషి చేశారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వర్సిటీ చీఫ్ ఇంజనీర్ జి. నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన విశేష సేవలను విద్యార్థులకు విశదీకరించారు. భారతదేశపు ప్రతిష్టాత్మక ఇంజనీరుగా, రాజనీతిజ్ఞునిగా తదనంతర కాలంలో మైసూరు మహారాజా సంస్థానాధీశపు దివానుగా ఆయన అందించిన సేవలను కీర్తించారు. తదుపరి ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ మాట్లాడుతూ అతి సామాన్య స్థాయి నుంచి



అసామాన్య స్థాయికి ఎదిగి మన దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న పొందడంలో విశ్వేశ్వరయ్య చేసిన కృషి, పట్టుదలే కారణమనీ, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుంటే భావితరం కూడా అద్భుతాలు సృష్టించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా గాదెల్లి డేవిడ్ శామ్యూల్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గాదెల్లి డేవిడ్ శామ్యూల్ నియామకాన్ని అధికారికంగా ప్రకటిస్తూ వైయస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని, కృష్ణమూర్తి సంయుక్తంగా ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక పార్టీ ఆఫీస్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ, మండల, జిల్లా స్థాయి వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి గాదెల్లి డేవిడ్ శామ్యూల్ ఎంతో కృషి చేశారని దానికి తగ్గట్టుగానే పార్టీ గుర్తించి ఆయనకు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవి ఇవ్వడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పేర్ని కృష్ణమూర్తి అన్నారు. తన నియామకంపై స్పందించిన గాదెల్లి డేవిడ్ శామ్యూల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవికి సహకరించిన మాజీ మంత్రి పేర్ని నాని, పేర్ని కృష్ణమూర్తి, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపాడు. వైయస్సార్సీపి నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని, అభివృద్ధి కోసం, ముఖ్యంగా పేద, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత జెఏసి నాయకులు జక్కుల ఆనంద్ బాబు, బూరగ రామారావు, యండ్రపాటి నాగేశ్వరరావు, భూపతి అంబేద్కర్, థామస్ నోబుల్, కొక్కిలిగడ్డ శరత్, గడి దేసి రాజు, గడిదేసి బాలజేసు, చిలి రవీంద్ర, తదితర నాయకులు పాల్గొన్నారు.



## టోక్యో జపాన్‌లో కరాటేలో ప్రతిభ కనబరిచిన అరవింద్ కుమార్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** టోక్యో జపాన్ లో కరాటేలో ప్రతిభ కనబరిచిన భారతీయుడు అద్వకేట్ నున్న, అరవింద్ వరల్డ్ ఆల్ కరాటే ఫెడరేషన్ అధ్వర్యం లో ఈ నెల 14 వ తారీఖున జపాన్ దేశ రాజధాని టొక్యో నగరం లో జరిగిన అంతర్జాతీయ కరాటే టోర్నమెంట్ లో న్యాయవాది అరవింద్ కుమార్ రజిత పథకం సాధించారు, అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ టోర్నమెంట్ లో ప్రపంచవ్యాప్తం గా యు ఎస్ ఎ, యు కే, శ్రీలంక, జపాన్, ఇండియాకి చెందిన మొత్తం 80 మంది క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

# రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం..





**గుడ్లవల్లేరు సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలో రైతులకు యూరియా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామ పిఏసిఎస్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం ఉదయం ఘనంగా జరిగింది.

ముందుగా పిఏసిఎస్ చైర్మన్ చింతపల్లి శివారెడ్డి, డైరెక్టర్లు చిలకా నాగరాజు, డొక్కు రాంబాబు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పూలమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము, మాట్లాడారు రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ప్రజల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి నాయకత్వం అంత కలిసి పనిచే స్తుందన్నారు. ప్రజా సంక్షేమమే మా అందరి లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతాంగానికి అన్ని విధాలుగా మద్దతుగా ఉంటామని, రైతాంగ అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు సాయన పుష్పావతి, జంగం మోహ నరావు, పొట్లూరి రవి కుమార్, చేకూరు జగన్మోహన్రావు, వల్లభనేని వెంకట రావు, యెనిగళ్ళ నాగేశ్వరరావు, బొప్పన శివప్రసాద్, పోలవరపు వెంకటరావు, కళ్యాణపు నవాబు, కొప్పినేని పిచ్చేఈశ్వరరావు, పాగోలు అనిల్, పామర్తి సత్తిబాబు, పెన్నేరు రమేష్, రంగబాబు, సుబ్రహ్మణ్యం, కొల్లి నాజీ, చంటి, తోట మల్లి, అల్లూరి వాసు, రామారావు, సత్తిబాబు, ఆట్లూరి ప్రసాద్, ఆట్లూరి స్వరూప్ డోకిపర్రు గ్రామ టీడీపీ నాయకులు వీరమాచనేని శివప్రసాద్, పుట్టిపాటి సుబ్బారెడ్డి, వి. రత్నాకర్, మురళీకృష్ణ, నాగ జయరాం, ఉమాశంకర, గజేంద్ర, శ్రీమన్నారాయణ, టి. నాగలక్ష్మి, గోసాల జ్యోతి, పి. నాగలక్ష్మి, పెద్ది కోటయ్య, పిచ్చిరెడ్డి, శ్రీరాములు, ఏడుకొండలు, వీర్ల రాంబాబు, జానీ, మహాలక్ష్మి, ప్రశాంతి, జోగి వెంకటేశ్వరరావు, ఇద్రీస్ బేగ్, పడమట కొండ, జోగి దుర్గాప్రసాద్, జి.బంగారి, రహీం, బి. శ్రీను, ఎమ్.ఆంజనేయులు, డెక్కా వెంకటేశ్వరరావు, గానం వెంకటేశ్వరరావు, కూటమి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న స్థితి నుండి ఉన్నత స్థానానికి చేర్చేది విద్య

**నాగాయలంక సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** క్రమశిక్షణతోనే సంకల్ప బలము తో ఉన్నత స్థానానికి, చేరు కుంటారని స్పీక్ గ్రీన్ స్టోర్ ఫెర్టిలైజర్స్, లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మార్కెటింగ్ ఆఫీసర్ మహమద్ జమాల్ నూర్ పేర్కొన్నారు. నాగాయలంక మండలం నాలి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం ఉమామహేశ్వర (యు.యమ్.ఆర్) ఫర్టిలైజర్స్,అధినేత ఉప్పల. భూపాల్, సౌజన్యము తోను,స్పీక్ గ్రీన్ స్టోర్ పర్టిలైజర్స్ లిమిటెడ్, సహకారంతో,నాలి ఎంపీ యు పి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు స్కూల్ బ్యాగులు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బావ దేవరపల్లి కస్తూర్ కాంప్లెక్స్ చైర్మన్ చంద్రశేఖర్, మాట్లాడుతూ, వ రోవ కారం, చిన్నతనం, నుండే, అలవర్చుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానో పాధ్యాయు ని.శ్రీ మతి,చేకూరి.నిర్మల మాట్లాడుతూ స్పీక్ కంపెనీ వారు ప్రతి సంవత్సరం అనేక పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగ్గులు అందించడం అభి నంద నీయ మని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కస్తూర్ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఈ చంద్రశేఖర్ యు.ఎమ్.ఆర్ పెట్టలేజర్స్,అధినేత ఉప్పల శ్రీరాం భూపాల్, స్పీక్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహమ్మద్ జమీల్ నూర్, స్పీక్



కంపెనీ,డిస్టిక్ ఆఫీసర్, జై చంద్ర,పేరెంట్ కమిటీ చైర్మన్ పెద్ద సింగు.నాగేంద్రబాబు, వైస్ చైర్మన్ టాన్యా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని అనంతరం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు స్కూల్ బ్యాగులు,పంపిణీ చేసి వారితో కొంతసేపు ముచ్చటించి, ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్,తరాల వారికి,ఆదర్శంగా నిలవాలని తెలియపరిచారు.

# పచ్చబడి దుర్వాసన వస్తున్న పంచాయతీ చెరువుల్లో నీరు





**పెడన, మేజర్ న్యూస్:** దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అంటారు మేధావులు కానీ పెడన మండలంలో మాత్రం అటువంటి పరిస్థితులు ఎక్కడ కనిపించడం లేదు, మండలంలోని పంచాయతీ చెరువులు ప్రస్తుతం ప్రజలకు తలనొప్పిగా మారాయి. చెరువులలోని నీరు రంగు మారి దుర్వాసన వెదజల్లుతున్నది. ఆ నీటిలో దిగిన వారికి అలర్జీ సోకి శరీరంపై బొబ్బలు కదుతున్నాయని గ్రామస్తులు గగ్గోలు పెడుతున్నారు.గ్రామాల వారీగా విషజ్వరాలు ప్రబలిపోతున్నాయి. ఇంటింటికి డెంగ్యూ టైఫాయిడ్ జ్వర పీడితులు ఉంటున్నారు. అనేక మంది ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలవుతున్నారు. అయితే మండల అధికారులు పారిశుద్యంపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం వారానికి ఒక్కరోజైనా బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయని పరిస్థితి నెలకొంది. ప్రతి పంచాయతీ పరిధిలోను వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాల అధికారులు ఒక్కొక్కరు ఉండవలసిన పరిస్థితి ఉంది కానీ పంచాయతీల్లో కేవలం ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉండటం మిగిలిన వారు కనిపించకపోవడం వారు విధులు నిర్వహిస్తున్నారా లేదా అనే అనుమానం కూడా ప్రజల్లో మెలుగుతుంది. ఇటీవల మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డి.ఎల్.డి.ఓ. అధికారిణి పద్మ పారిశుద్యం మెరుగుపర్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మండల అధికారులు వాటిని పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని వచ్చినప్పుడు మాత్రమే బ్లీచింగ్ పిచ్చికారి చేస్తున్నారని మిగతా సమయాలలో అసలు పట్టించుకోవటం లేదని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో తురకపాడు ఘటన మాదిరి మరొక దుర్ఘటన జరగకముందే అధికారులు చురుగ్గా స్పందించి గ్రామాల్లో పారిశుద్యంపై శ్రద్ధ చూపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## దత్తజయంతి వైభవాన్ని తలపించిన కేసరపల్లి అష్టమి వేడుకలు

**గన్నవరం, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** కేసరపల్లి గ్రామంలోని శ్రీ పంచతత్వ గురుపాదుకా నిలయంలో అష్టమి సందర్భంగా భక్తి భరిత వాతావరణం నెలకొంది. శ్రీ సద్గురు సచ్చిదానంద స్వామిజీ ఆజ్ఞానుసారం దత్తాత్రేయ స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులు పాలుపంచుకున్న అనఘాష్టమి వ్రతం భక్తి శ్రద్ధలతో సాగేలా జరిగింది. తర్వాత భగవద్గీత పారాయణంతో ఆధ్యాత్మిక శోభ పెరిగింది. కార్యక్రమం ముగింపులో తీర్థప్రసాదములు భక్తులకు అందజేయడం జరిగింది.

## తల్లిదండ్రులను వృద్ధాశ్రమాల పాల్జేయడం అత్యంత విషాదకరం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కష్టపడి తల్లి దండ్రులు తమ పిల్లలను పెంచి పెద్దచేస్తారని, ఆ తల్లిదండ్రులనే పెరిగిన పిల్లలు వృద్ధాశ్రమాల పాల్జేయడం అత్యంత విషాదకరమని చల్లపల్లి తహశీల్దార్ డి.వనజాక్షి పేర్కొన్నారు. ఘంటశాల రామ శ్యామ సుందరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వర్గీయ రామ శ్యామ సుందరి జన్మదినాన్ని సోమవారం చల్లపల్లిలోని సీయోను వృద్ధాశ్రమంలో నిర్వహించారు. చిన్నవయసునుండే పిల్లలు తమ తల్లిదండ్రులపై బాధ్యతాయుత ప్రేమానురాగాలను పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఆర్ఐ ఘంటశాల కృష్ణమోహన్, ఘంటశాల రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ పుట్టి యోచిత, వీఆర్వోలు పరిసే కిరణ్, మల్లవోలు ప్రశాంత్, పెనుమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆశ్రమంలోని వృద్ధులకు భోజనం సదుపాయాన్ని కల్పించారు.

## జగ్గయ్యపేట 2 ఎస్ఐగా శంకర్ నాయక్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 15, మేజర్ న్యూస్ :** పోలీస్ విధి నిర్వహణలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకొని ఎక్కడ విధులు నిర్వహించినా అక్కడ ప్రజలతో మమేకమై ప్రజలకు ఏదో మేలు చేయాలని బాధ్యతను స్వీకరించి వారికి ఓర్పుతో సమాధానాలు చెప్పి ఇరువర్గాలు సర్దుబాటు అయ్యేలా విధులు నిర్వహించడంలో శంకరనాయక్ అందవేసిన చేయి. గతంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఏ.ఎస్ఐ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందారు.ప్రభుత్వం ఇటీవల జరిపిన బదిలీలలో భాగముగా ప్రమోషన్లు లో జగ్గయ్యపేట పట్టణానికి ఎస్ఐ2 గా రావడం ఈ ప్రాంత ప్రజలు హర్షిస్తున్నారు. మరెన్నో ఉన్నత పదవులు పొందాలని మిత్రులు,శ్రేయోభిలాషులు వారిని కొనియాడుతున్నారు.

## ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను అదనపు కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ నిర్వహించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 16 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 6, ఇంజనీరింగ్ 8, పబ్లిక్ హెల్త్ 1, రెవిన్యూ 1 మొత్తం కలిపి 16 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో జాయింట్డైరెక్టర్ అమృత్ డాక్టర్లత పాల్గొన్నారు.



## ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్** : నగరంలో నగరపాలక సంస్థ వారి ఆర్వో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయండని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం జక్కంపూడి కాలనీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నగరపాలక సంస్థ వారి ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధమైన తాగునీటి సరఫరా అందించేటట్టు చర్యలు తీసుకోవాలని, జక్కంపూడి కాలనీలో డ్రైనేజీల వద్ద వాటర్ లైన్ లీకే జీలు లేకుండా చర్యలు తీసుకోవాలని, అనధికార కట్టడాలను తొలగించాలని, దోమలు పెరగకుండా యాంటీ లార్వే ఆపరేషన్లు నిర్వహించి ప్రతిరోజు ఫాగింగ్, యంఎల్ ఆయిల్ స్ప్రే, డ్రోన్ ద్వారా ఖాళీ స్థలాలలో, డ్రైన్లలో, కాలువల్లో యంఎల్ ఆయిల్ స్ప్రే చేయించాలని, జక్కంపూడి కాలనీలో గల బోర్లన్ని నీటి పరీక్షల నిర్వహించాలని, ప్రైవేట్ ఆర్వో ప్లాంట్లన్నిటిలోనూ తాగునీటి పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అర్జునరావు, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## పాడి రైతులు ఆర్థికంగా ప్రగతి సాధించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** పాడి పరిశ్రమ ద్వారా రైతులు ఆర్థికంగా ప్రగతి సాధించాలని ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్ కోరారు. సోమవారం మండల పరిధి లోని అశ్వారావుపాలెంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల మాసోత్సవాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వ్యవసాయం, పాడి పరిశ్రమ ఆయువుపట్టులాంటివి అన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహం, పశు సంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం టీకాల ఆవశ్యకత వివరించే వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగభూషణ బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొండు సాంబశివరావు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ షఫీ, మౌనీష, మాజీ సర్పంచులు రేపల్లె వీర రాఘవయ్య, కొండవీటి మస్తాన్ రావు, ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉదయలక్ష్మి, వార్డు సభ్యులు కొండవీటి పాండురంగారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాధర్నాకు కృష్ణాజిల్లా మాల మహానాడు మద్దతు.

### ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వెతిరేకిస్తున్నాం : దోవా గోవర్ధన్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు వైద్య వృత్తిని దూరం చేసే ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 18న జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకులు జడా శ్రావణ్ కుమార్ ఇచ్చిన మహా ధర్నా పిలుపుకు తమ మద్దతు ప్రకటిస్తున్నామని కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రాష్ట్రంలో డాక్టర్లు అవ్వాలని కలలు కానే బడుగు బలహీన వర్గాలకు అగ్రవర్ణ పేద విద్యార్థులకు శాపంగా మారుతుందని అన్నారు, ఈ నిర్ణయం వల్ల నిరుపేదలకు వైద్యం మరింత భారం మౌతుందని అన్నారు. పేద విద్యార్థులు కూడా డాక్టర్లు అవ్వాలని రాష్ట్ర ప్రజలకు వైద్యం సులభంగా అందాలనే ఆలోచనతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజలు ఇలాంటి ప్రభుత్వం నిర్ణయాలను పార్టీలకు అతీతంగా వ్యతిరేకించాలని రాష్ట్రానికి వచ్చిన మెడికల్ కాలేజీలు రక్షించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# 15నెలల కూటమి పాలంలో ఎక్కడ చూసినా అవినీతే...



**పామర్రు మేజర్ న్యూస్:** చంద్రబాబు నాయుడు దగ్గర నుంచి ఇక్కడ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వరకు వైసీపీ వాళ్లు కావాలని మాట్లాడతారు అని అంటారు, కానీ15 నెలలు గా కూటమి పాలనలో జరుగుతున్న అవినీతి గురించి మాట్లాడుతున్నానని మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. పామర్రు లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్నటి దాకా రైతుల పరిస్థితి చూస్తే ఈ నియోజకవర్గంలో యూరియా దొరకని పరిస్థితి ఉందన్నారు. పామర్రు శాసనసభ్యులు పెదపారుపూడిలో మీడియా సమావేశంలో పెట్టి మాజీ మంత్రి పేరు నాని పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. పేరు నానికి ఉన్న రాజకీయ భవిష్యత్తు అంత వయసు లేని ఎమ్మెల్యే కుమార్ రాజా నా మాట్లాడేది అంటూ ఎద్దేవా చేశారు. పామర్రు శాసనసభ్యులకి ఎక్కడ ఇసుక దోచుకుందామా, ఎక్కడ భూమి ఆక్రమించుకుందామా అని ఎల్లప్పుడు చూస్తూ ఉంటారని ఆరోపించారు. ఎమ్మెల్యే కి ఇద్దరు తమ్ముళ్ళు చాణిక్య, చైతన్య లు సాయంత్రానికి అన్ని చోట్లకి వెళ్లి వసూళ్లు చేసుకొస్తారని ఆరోపణలు చేశారు. అనుకోకుండా పదవి వచ్చింది ఈ ఎమ్మెల్యే కి, అందుకే ఎమ్మెల్యే అయ్యానా లేదా అనే భ్రమలో ఏదేదో మాట్లాడతా ఉన్నాడని పేర్కొన్నారు. లంకపల్లి గ్రామంలో 600 ఎకరాల భూమిని రీ సర్వే పేరుతో కొట్టేయడానికి రెడీ అయ్యారని, రీ సర్వే పేరుతో ఎమ్మెల్యే బంధువుల పేర్లు ఎక్కించి భూమి దోచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. రేషన్ బియ్యం గురించి మాట్లాడుతున్నారు మీ రేషన్ బియ్యం దందా ఎవరికి తెలియదని పేర్కొంటూ కేజీకి 6 రూపాయలు తీసుకునేది నువ్వు మళ్లీ పేర్ని నాని నీ అంటావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత వరకు వచ్చిన శాసన సభ్యులు ఎవరు రేషన్ బియ్యాన్ని నీలాగా బొక్కలేదని పేర్కొంటూ పేర్ని నాని గురించి మాట్లాడే అంత స్థాయి ఎమ్మెల్యేకు లేదని, ఆయన స్థాయి ఎంతో జిల్లా అంతా తెలుసునన్నారు. ప్రతి గ్రామంలో కూడా బెల్ట్ షాపులు నడుపుతూ గ్రామానికి ఒక ఏజెంట్ ని పెట్టుకుని సాయంత్రానికి వసూలు చేయించుకుంటున్నావని అనిల్ కుమార్ ఆరోపణలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు మనసు పెట్టి వ్యవసాయం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** రైతులు మనసు పెట్టి వ్యవసాయం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారని, రైతుకు మించిన శాస్త్రవేత్త లేరని వారికి అధికారుల అవసరం కూడా ఉండదని కృష్ణాజిల్లా ఉద్యానవన శాఖ అధికారి జె. జ్యోతి అన్నారు. వరికి ' ప్రత్యామ్నాయ వంటలపై స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాన కేంద్రంలో రైతు నాయకులు హనుమానుల సురేంద్రనాద్ బెనర్జీ, ఎన్ఆర్ మండవ శేషగిరిరావు ఆధ్వర్యంలో సోమవారం రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతి మాట్లాడుతూ రైతు తలచుకుంటే వరిపొలంలో కూడా వరితోపాటు ఇతర వంటలు వేసి ఆదాయాలు సాధించే నత్తా రైతులకు ఉందన్నారు. ఎంతో మంది రైతులు ఇలా సాగు చేసి విజయాలు సాధించారని వివరించారు. వరివంట సాగుచేసే రైతులు గట్లను పెద్దవిగా చేసుకుని వాటిపై కొబ్బరి, కంది, ములగ, డ్రాగన్ ఫ్రూట్, కూరగాయలు వంటివి సాగు చేయటం వల్ల అధికా లాభాలు సాధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. వక్క మొక్కలు నాటి దానిలో అంతర పంటగా కోకో, మిరియాలు వండించటం ద్వారా ఒకే సమయంలో వలు రకాల దిగుబుడులతో లాభాలు సాధించవచ్చని అన్నారు. ఒక వక్క వరి సాగు చేసుకుంటూనే పామాయిల్ సాగు కూడా వేసుకోవచ్చన్నారు. పూర్తిస్థాయిలో రైతులు పామాయిల్నే ప్రధాన వంటగా సాగుచేసేట్లయితే బ్లాక్ ప్లాంటేషన్(ఒక ఏరియాలో ఉన్న అందరు రైతులు కలిసి) వద్దతిలో సాగు చేస్తే అధిక ప్రయోజనాలు ఉంటాయన్నారు. పామాయిల్ సాగు చేపట్టే రైతులు తప్పనిసరిగా పొలంలో నీరు నిలవకుండా సరైన డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటుచేసుకుంటే మంచి దిగుబడులు ఉంటాయని ఉండవల్లి ఆగ్రోఫామ్ జనరల్ మేనేజర్ బి. హరికృష్ణ అన్నారు. రిటైర్డ్ ఆర్టీవో నాదెళ్ళ శివరామకృష్ణ మాట్లాడుతూ ఇతర దేశాలలో ఉంటూ కూడా మన ప్రాంతాన్ని వృద్ధిలోకి తీసుకురావాలనే తపనతో ఎన్ఆర్ఐ మండవ శేషగిరిరావు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. మరికొంత మందితో కలిసి ఫ్లోరిడాలో కూడా వ్యవసాయం చేస్తున్న ఘనత శేషగిరిరావుకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేకమైన పాలసీ విధానాన్ని తీసుకువచ్చినప్పుడే ఏవంటలు వండించటానిక్ట్ అయినా, దానిని మార్కెట్ చేయటానికైనా అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రభుత్వం ఆరకంగా ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో రైతుల నాయకులు గుత్తికొండ రాము, మిక్కిలినేని మధు, గోపి, త్రివిక్రమ్, ఇతర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణారావు శతజయంతి వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.సోమవారం మండల పరిధిలోని పాత ఎడ్లంక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పీతా వెంకటేశ్వరరావు, కనగాల సత్యంబాబు ల నేతృత్వంలో గ్రామస్తులు వంతెన సెంటర్లోని స్వర్గీయ మండలి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణు గోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, గాంధీక్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షులు యలవర్తి రాజ నాగ మునీశ్వరరావు (చిన్నా), ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వర రావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, షేక్ బాబావలీ, జరుగు పోతురాజు, గుగ్గిలం శ్యామ్ కుమార్, వాహేదుల్లా, అన్నపరెడ్డి రామదాసు, కమ్మిలి సాయి భార్గవ, మాదివాడ రాము, మండలి శేషు, కూరా కుల శివప్రసాద్, చందన సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్, ముళ్ళపూడి శ్రీనివాసరావు, పాత ఎడ్లంక కూటమి నాయకులు కొల్లూరి వాసు, ఎం.మాధవరావు, మునిపల్లి చినబాబు, పెదబాబు, నాని, చంద్రశేఖర్, ప్రసాద్, ఏసు, కోటేశ్వరరావు, మల్లేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో కల్లా రక్తదానం మిన్న



**విజయవాడ మేజర్ న్యూస్ :** "రక్తదానం అనేది అత్యంత మానవీయమైన దానమని, అన్ని దానాల్లో కల్లా రక్తదానం ఎంతో గొప్పదైనదని, రక్తదానంతో ఎంతోమంది ప్రాణాలు నిలపవచ్చని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం వరుణ్ మోటార్స్ అధినేత ప్రభు కిషోర్ జన్మదిన వేడుకలలో భాగంగా విజయవాడ బెంజ్ సర్కిల్ వరుణ్ మోటార్స్, వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో, లైన్స్ క్లబ్ జూబ్లీ హరిత వారి సహకారంతో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరానికి తెలుగుదేశం యువనేత గద్దె క్రాంతి కుమార్ పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ వరుణ్ మోటార్స్ సిబ్బంది రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణదాతలుగా నిలుస్తున్నారన్నారు. సమాజం ద్వారా వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవటమే కాకుండా, తిరిగి సమాజానికి సహాయం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. లైన్స్ క్లబ్ వారు రక్తదానంతో పాటు కంటి పరీక్షలు, పేద విద్యార్థులకు కళ్లజోడుల పంపిణీ, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల నాటకం, పేదలకు అన్నదానం, విద్యార్థులకు సైకిళ్లు, మహిళలకు కుట్టు-గ్రైండింగ్ మిషన్లు, వికలాంగులకు ట్రైసైకిళ్లు పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని, సేవ అంటే మొదటగా గుర్తుకొచ్చేది లైన్స్ క్లబ్ అన్నారు. లైన్స్ క్లబ్ వరుణ్ మోటార్స్ వారి ఆధ్వర్యంలో రక్తదానం చేయడం, దాంట్లో తాను పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. లైన్స్ ఫాస్ట్ గవర్నర్ మిర్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరుణ్ మోటార్స్‌తో కలిసి గత కొన్ని సంవత్సరాలుగా ప్రభు కిషోర్ బర్త్‌డే సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వరుణ్ మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ వరుణ్ హెల్త్ సెంటర్ ద్వారా అనేక వైద్య సహాయాలు అందిస్తున్నామని, వరుణ్ గ్రూప్ 75 సంవత్సరాల సేవా ప్రయాణం కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జూబ్లీ హరిత ప్రెసిడెంట్ కోట ఫణీంద్ర కుమార్, లైన్స్ జోన్ చైర్‌పర్సన్ హనుమంతరావు, వరుణ్ ఉద్యోగులు, లైన్స్ సభ్యులు, కొండవీటి సాయిబాబా, యోగా గురువు అంకాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు క్రమ తప్పకుండా తాగునీటి పరీక్షలు చేయండి







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** తెంటూ గౌరయ్య వీధిలో పబ్లిక్ టాక్ వద్ద స్వయంగా రేసిడ్యువల్ క్లోరిన్ టెస్ట్ నిర్వహించి, ప్రజల ఇంటి వద్ద ప్రతిరోజు తాగునీటి పరీక్షలు క్రమ తప్పకుండా నిర్వహించాలని, మురుగునీరు పారుదలకు అడ్డం ఉన్న డ్రైన్ ఇంక్రోచ్మెంట్ తీలిసేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా లబ్బీపేట, టిక్కిల్ రోడ్డు, క్రీస్తు రాజపురం, రమేష్ హాస్పిటల్ రోడ్డు, లోయల కాలేజ్ రోడ్డు, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు, కేజే గుప్తా కాలనీ రోడ్డు, ఐదవ రూటు, కనుమూరి దేవానందం రోడ్డు, బాడవపేట, జమ్మి చెట్టు సెంటర్, మధుచౌక్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు సరఫరా అయ్యే తాగునీటి సరఫరాలో, ప్రజల ఇంటి వద్ద ప్రతిరోజు క్రమ తప్పకుండా పరీక్షల నిర్వహించాలని, మురుగునీరుపారుదలకు ఎటువంటి అంతరాయం లేకుండా, వర్షపు నీరు నిల్వ ఉండకుండా, ఎప్పటికప్పుడు నిరంతరాయంగా పారుదల ఉండాలని, దానికి అడ్డొచ్చిన అనధికార కట్టడాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిత్యం పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరుపుతూ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు యాంటీ లార్వే ఆపరేషన్లు జరుపుతూ ఉండాలని దోమలు పెరగ కుండా ఎక్కడకక్కడ వాటిని నిర్మూలించేందుకు డ్రోన్లతో స్ప్రే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజా





**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయంతో పాటు పశు సంపదను పెంపొందించే దిశగా పలు చర్యలు చేపట్టిందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎల్లమరు గ్రామంలో గల ఏరియా పశు వైద్యశాలలో సోమవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంపద అభివృద్ధి చెందితే రైతులకు అదొక ఆదాయ చేకూరడంతో చేదోడు వాదోడుగా ఉంటుందని పేర్కొన్నారు. పాడిపంట సుభిక్షంగా ఉంటే రైతులు ఆనందంతో ఉంటారని కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండదండగా ఉంటుందని, కన్న బిడ్డల వలె ప్రతి రైతు పశు సంపదను కాపాడుకుంటారని తెలిపారు. వాటికి ఎటువంటి అనారోగ్యాలు కలుగకుండా ప్రభుత్వం సకాలంలో వాటికి సరైన వైద్య సేవలు అందించి ఎంతో దోహదపడుతుందని, ఈ అవకాశాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఆధునిక పద్ధతుల్లో పశు వైద్యశాలలో కూడా నిర్మించి పశువులకు సకాలంలో వాటికి కావలసిన వైద్య సౌకర్యాలు, వైద్యులను ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఈ టీకాల ప్రాముఖ్యతను పశు సంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకొని, పాడిరైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.ఎన్.చిన్ననరసింహులు మాట్లాడుతూ ఈ గల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు నెల రోజులపాటు తమ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణటేకాలు అందిస్తారని తెలిపారు నెలరోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో వీటితోపాటు కోళ్ళ కూడా వ్యాధి నిరోధక టీకాలు అందిస్తారని అలాగే రైతులకు అవసరమైన సూచనలు కూడా తెలియపరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి అనూష, ఉపసర్పంచ్ సూరపనేని సత్యనారాయణ, గుడ్లవల్లేరు పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డా.సి.శ్రీనివాస్, యలమర్రు ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ జీ.వీ. నరసింహారావు, మండల పశువైద్యులు డా. ఎన్ రామలక్ష్మి, డా. ఎన్.వనిత, నందివాడ మండల పశువైద్యులు డా. హెచ్.జయంత్, డా.జి.రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులు సుంకర బుచ్చిబాబు, సుంకర రమేష్, కోగంటి మధు తదితరులు పాల్గొన్నారు.



## జయపురంలో రాత్రికి రాత్రే అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు మండలం జయపురం ప్రభుత్వ ఇరిగేషన్ స్థలాలలో అక్రమ కట్టడాలను ప్రోత్సహించవద్దని ప్రభుత్వాలు అధికారులు ఎన్నిసార్లు మొత్తుకున్నా స్థానిక నేతల అన్నదండలతో అక్రమ నిర్మాణ నిర్వహకులు పేట్రేగిపోతున్నారు. అక్రమ కట్టడాలను గుర్తించి కూల్చివేయడం, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం వంటివి చేయాలి. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించిన వాటిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా జూలై 2024, తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని నిర్ణయం వంటివి పాటించాలి. రాత్రికి రాత్రి అక్రమక నిర్మాణాలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు. కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారా మరి దగ్గరుండి కట్టిస్తున్నారా. ఇరిగేషన్ ఆర్ ఎన్ బి స్థలాలలో శాశ్వత కట్టడాలు నిర్మిస్తుంటే అధికారులు చూసి చూడనట్టు ప్రవర్తిస్తున్నారు. కొందరు గల్లీలు లీడర్లు అండతో ఏ పనికైనా పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడమైనది.

## మాజీ సర్పంచ్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అశ్వారావుపాలెంలో గ్రామ మాజీ సర్పంచ్ కొండవీటి మధును సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మధును పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ పంద్రాజు నాగ వెంకట లంకమ్మ ప్రసాద్, మాజీ సర్పంచ్ కొండవీటి మస్తాన్ రావు, ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉదయలక్ష్మి, వార్డు సభ్యులు కొండవీటి పాండురంగారావు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ జన్మాష్టమి వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ గీతాంజలి చిన్న జీయర్ స్వామి జి ఆదేశాల ప్రకారం శ్రీ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం గీతా మందిరంలో కొలువైన శ్రీ వేణుగోపాల స్వామి వారికి ఆలయ ధర్మకర్త ఎర్రం శెట్టి శ్రీహరిబాబు దంపతులు పంచామృతాలతో విశిష్ట అభిషేకాదులు నిర్వహించారు అనంతరం అర్చకులు నరసింహమూర్తి సూర్య ఆధ్వర్యంలో స్వామివారికి అష్టోత్తర శతనామాచనలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు ఈ సందర్భంగా ఉట్టి కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

## ఏపీసిపిడిసిఎల్ కార్యాలయంలో ఇంజనీర్స్ డే



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇంజనీర్స్ డే సందర్భంగా సోమవారం ఐటిఐ కాలేజ్ రోడ్‌లోని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసిపిడిసిఎల్) కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమములో భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి. పుల్లారెడ్డి ఘనంగా నివాళులు అర్పించి మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్, మౌలిక సదుపాయాలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు టీవీఎస్ ఎన్ మూర్తి, మురళి కృష్ణ యాదవ్, ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# టౌన్‌ప్లానింగ్ డైరెక్టర్లుగా బి.శ్రీనివాసులు, నాగాసుందరిలకు పదోన్నతి

**అభినందనలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్**





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఇటీవల టౌన్ ప్లానింగ్ సంచాల కులుగా బి.శ్రీనివాసులు, నాగాసుందరిలు పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ ఆఫీసర్స్ అసోసి యేషన్ తరపున అధ్యక్షులు కె.వెంక టేశ్వర రావు అసోసియేషన్ తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియే షన్ జనరల్ సెక్రెటరీ పి. మోహన్ బాబు, పి. నాయుడు, జి. వెంక టేశ్వర రావు, మతీన్, ఇతర కార్యవర్గ సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టించే మనస్తత్వం ఉన్నవారు కచ్చితంగా పదోన్నతులు పొందు తారని, ప్రజల నుంచి ఆధారాభిమా నాలను పొందుతారన్నారు. డైరెక్టర్లుగా బి.శ్రీనివాసులు, నాగాసుందరిలను మరెన్నో పదవులు వారిని వరించాలని వారు ఆకాంక్షించారు.

# కృష్ణా కలెక్టర్ ప్రస్తావించిన అంశాలకు సానుకూలంగా స్పందించిన సీఎం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రస్తా వించిన అంశాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించారు. సోమవారం రాష్ట్ర రాజధాని అమరా వతిలోని సచివాలయం ఐదవ బ్లాక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి నాలుగవసారి కలెక్టర్ల సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్ ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఉదయం కలెక్టర్లతో ముఖాముఖి మాట్లాడుతున్న సమయంలో జిల్లా కలెక్టర్ కృష్ణా జిల్లా ఉద్యానవన శాఖకు సంబంధించిన సమస్యను వివరించారు.

రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్ కే వి వై), అదేవిధంగా మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్ (ఎం ఐ డి హెచ్) పథకాల కింద కేంద్ర ప్రభుత్వం పంట కోత తర్వాత నిర్వహణకు సంబంధించి గతంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్ పి ఓ)లకు 75 శాతంతో కూడిన సోలార్ డ్రైయర్లు, రిఫ్రిజిరేటర్ కలిగిన వాహనాలు తదితర ఉపకరణాలు అందించేవారని, అయితే ప్రస్తుతం వ్యక్తులకు మాత్రమే అందిస్తున్నారని, ఎఫ్ పి ఓ లకు అందించడం ద్వారా అధిక మొత్తంలో ప్రయోజనం కలుగుతుందని, ఆ విధంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విన్నవించగా, ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్కు హామీ ఇచ్చారు. అనంతరం సాయంత్రం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రితో ముఖాముఖి మాట్లాడుతూ జిల్లాలో రెండు సమస్యలు ఉన్నాయని, అందులో ఒకటి జిల్లాలో 6 వేల ఎకరాల సాల్ట్ భూమి ఉందని, ప్రజా వ్యాజ్యం వల్ల కోర్టులో స్టే ఉందని, 1967లో ఆ భూమినీ అటవీ భూమి నుండి తీసి వేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అటవీ శాఖ, రెవిన్యూ శాఖల మధ్యలో కొంత సందిగ్ధావస్థలో ఉందని, ఇందుకు సంబంధించి ఉన్నత స్థాయి సమావేశం తప్పనిసరిగా నిర్వహించి ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే సానుకూలంగా స్పందిస్తూ సమావేశం నిర్వహించి అటవీ, రెవెన్యూ శాఖల మధ్య నెలకొన్న సమస్యను పరిష్కరించాలన్నారు. అలాగే కోర్టులో ఉన్న కేసును కూడా పరిష్కరించేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో 122 మురికి కాలువలు సగం సగం నిర్మించి మధ్యలో ఆగిపోయాయని, వాటిని పూర్తిస్థాయిలో కలుపుతూ నిర్మాణం పనులు చేపట్టుటకు 13 కోట్ల రూపాయలు అవసరం ఉందని, అందుకోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని రాగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఆ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కు సూచించారు.

# అక్రమార్కుల చెరలో కనకదుర్గమ్మవారి దత్తత దేవాలయం



**నాగాయలంక సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామములో పవిత్ర కృష్ణా నది తీరంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థాన మును చిట్టా వారి వంశస్థులు చిట్టా సత్యం,గారు గ్రామస్తులు తీరప్రాంత ప్రజలు,అమ్మవారి భక్తులు సహాయ సహ కారములతో శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నిర్మించారు. వయసు ప్రభావము చేత చిట్టా సత్యంకి ఆరోగ్యం సరిగా లేకపోవుట చేత,దగ్గరలోని ఐస్ ఫ్యాక్టరీ నిర్వాహకులు రొయ్యల కంపెనీ యజమాని ఇబ్బందులు కలిగించుట చేత,విజయవాడలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం,అధికారులను సంప్రదించి అమ్మవారికి ధూపదీప నైవేద్యములు నియ మిత్తము,అమ్మవారి దేవస్థానం ధర్మకర్త అయిన చిట్టా సత్యం అమ్మవారి దేవ స్థానమును, బెజవాడ కొండ పైన వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డుకు, దత్తత దేవాలయముగా, శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం యొక్క గుడిని ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారికి అప్పగించి తిరి. అప్పటినుండి కార్యక్రమాలు అమ్మవారి పూజలు జరుగుతున్నవి. కానీ కొంతమంది వ్యక్తులు శ్రీరామ పాద క్షేత్రము నామకరణం చేసుకుని కమిటీ గా ఏర్పడి తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు కనకదుర్గ అమ్మవారి దేవాలయమునకు కమిటీ అని చెప్పుకొనుచు, చెప్పుకోదగ్గ కార్యక్రమాలు ఏమియు చేయకుండా, నూతనంగా కృష్ణమ్మ చెంతన ఉన్న రామ లింగేశ్వర స్వామి,శివలింగమునకు,అభిషేక కార్యక్రమాలు జరి పించు చున్నారు. ప్రక్కనే వేంచేసి ఉన్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పున:నిర్మాణము నకు,ఆటంకాలు కలిగించు చూ, శ్రీ శ్రీ బెజవాడ కనకదుర్గ అమ్మవారి దత్తత దేవాలయమైన నాగాయలంక లో వెంచేసి ఉన్న, శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, నకు కమిటీ మని చెప్పుకొనుచు, భక్తులకు, భక్తుల, మనోభావాలకు, ఆటంకాలు కలిగించు చున్నారు. రానున్న దసరా ఉత్సవాలలో శ్రీ కనకదుర్గ అమ్మవారి కి పూజా కార్యక్రమాలు భక్తి పూర్వకంగా అందరూ కలిసి నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.




## క్యాపిటల్ హాస్పిటల్‌లో విజయవంతంగా శస్త్ర చికిత్స

**విజయవాడ మేజర్ న్యూస్ :** తీవ్రమైన కాలేయ వ్యాధితో బాధపడుతున్న 40 ఏళ్ల వ్యక్తికి తొలిసారిగా ఎక్కడా జరగని విధంగా పోరంకిలోని క్యాపిటల్ హాస్పిటల్‌లో 'హై రిస్క్ రీడో హార్ట్' సర్జరీ విజయవంతంగా నిర్వహించినట్లు హాస్పిటల్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ హేమ కృష్ణ సాయి తెలిపారు. పోరంకిలోని హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హేమ కృష్ణసాయి మాట్లాడుతూ, టంగుటూరుకు చెందిన జాడ మదన్ 2008లో ఎవిఆర్, 2020లో బెలూన్ మైట్రల్ వాల్వో టామీ చేయించుకున్నారని అన్నారు. అయితే తీవ్రమైన లివర్ ఇన్ఫెక్షన్, గుండె సమస్యతో తమ హాస్పిటల్‌కు వచ్చారని తెలిపారు. తమ వద్దకు వచ్చిన వ్యక్తికి అన్ని రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. తమ హాస్పిటల్‌కు చెందిన అనస్థీషియా వైద్యులు డాక్టర్ ఎం.శ్రీధర్, కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.ఎస్.ఆర్. భూపాల్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎం.గిరీష్‌తో కూడిన వైద్య బృందం అన్ని జాగ్రత్తలు తీసుకొని శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల వల్లే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ హరీశ్ మన్నే, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ బదిలీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న గీతాంజలి శర్మాను ఏపీ ఫైబర్ నెట్ ఎండిగా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ ఎండిగా విధుల్లో చేరను న్నారు. ఖాళీ అయిన కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎవరు వస్తారో అని అందరూ ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు.

## మోక్షగుండం విశ్వేశ్వరయ్య భావితరాలకు ఆదర్శం



**గుడ్లవల్లేరు సెప్టెంబరు 15 మేజర్ న్యూస్:** మోక్షగుండం విశ్వేశ్వరయ్య జ యంతి సందర్భంగా గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల విద్యా ర్థులు ఉపాధ్యాయులు చిత్రపటంకు పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారా యణ మాట్లాడుతూ1955సంవత్సరం లో ఆయనకు భారతదేశపు అత్యంత పౌరపురస్కరమైన భారతరత్న అవార్డు అందుకున్నారని, ఇంజనీరుగా ఆయన అందించిన సేవలకు గాను సెప్టెంబర్ 15వ తేది అయన జన్మది నాన్ని ఇంజనీరింగ్ డే గా జరుపుకుంటున్నామని, హైదరాబాద్ మూసీనది వరదలు నుంచి అనేకమంది ప్రజలను ఆయన మేధాశక్తి తో కాపాడారని, నేటి యువ ఇంజినీర్లు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాల న్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999